చిలుకానగర్‌లో ఓ మహిళకు బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న కార్పొరేటర్ గీతాప్రవీణ్ ముదిరాజ్


నాచారంలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నేరేడ్‌మెట్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

గులాబీ జెండా ఎగరడం ఖాయం

- గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యేల సూచన
- బూత్‌ల వారీగా ప్రచారం చేస్తున్న శ్రేణులు
- బొట్టుపెట్టి ఓటు అభ్యర్థిస్తున్న మహిళా నాయకులు

కీసరలోని గ్రంథాలయం కాలనీలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు


శామీర్‌పేటలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ ఎల్లూభాయి, డైరెక్టర్ భూమిరెడ్డి

ఉప్పల్, మే 7: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా నాచారంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచుతూ ఓటర్లను కలుస్తూ ఓటును అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ మెంబర్, చిలుకానగర్ కార్పొరేటర్ గీతా ఆధ్వర్యంలో మహిళలను కలిసి బొట్టు పెట్టి ఓటు అభ్యర్థించారు. బస్తీల్లో పార్టీ నేతలు, కార్యకర్తలతో కలిసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ప్రవీణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జగన్, శ్రీనివాస్, బాలు యాదవ్, శ్యామ్, బాలు, మార్క శ్రీను, గణేష్ పాల్గొన్నారు.

● **కాప్రా:** ఎన్నికల్లో రాగిడి లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం కాప్రా డివిజన్ సాయిబాబానగర్‌లో ఎమ్మెల్యే స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ కరపత్రాలు పంపిణీ చేస్తూ అందరినీ పలుకరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఎమ్మె ల్యే మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించి, కారుగుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నవీన్‌గౌడ్, కొండల్‌గౌడ్, వెంకటేష్, చందు, ఎండీ గౌస్, రఫీక్, సయ్యద్‌అలీ, మచ్చపాండు, దామోదర్‌గౌడ్, భిక్షపతి, ప్రసాద్, దేవి తదితరులు పాల్గొన్నారు.

● **మల్కాజిగిరి:** కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల గురించి కాంగ్రెస్ నాయకులను ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం వెంకటాపురం డివిజనలో జరిగిన బూత్ లెవల్ నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో పేదలు ఆర్థికంగా ఎదగడానికి సంక్షేమ పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, అంజయ్య, సంపత్, మహేందర్, దేవయ్య, తాజుద్దీన్, సయ్యద్ మోసిన్, రమేష్, ముత్యాలు, సురేష్, విశాల్, సాయి, జనార్దన్, నరేష్, రాజేష్, రామ్, వసుంధర, అమృత, రమాదేవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

● **నేరేడ్‌మెట్::** మల్కాజిగిరి గడ్డపై గులాబీ జెండాను ఎగురవేయడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ జీకే పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. మల్కాజిగిరి ప్రాంతం రైల్వే చక్రబంధం నుంచి విముక్తి పొందాలన్నా, మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందాలన్నా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ శ్రీధర్, కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డి, అంజయ్య, కరంచంద్, జీకే హన్మంతరావు, మధుసూదన్‌రెడ్డి, విక్రమ్, వసంత్ , నవీన్, బాలరాజ్, దీన్‌దయాల్, శంకర్‌రావు, రాజు, అర్జున్, శోభ, రమా, ఉమా, ప్రమీల,రుబీనా,పద్మ, జయమ్మ, భవిత, నవనీత పాల్గొన్నారు.

● **చర్లపల్లి:** చర్లపల్లి డివిజన్ పరిధిలోని చర్లపల్లి, ఇందిరాగృహ కల్ప కాలనీ, చక్రీపురం, జమ్మిగడ్డ జైజవాన్ కాలనీ, కుషాయిగూడ, నాగర్జుననగర్ కాలనీ, చక్రీపురం, ఈసీనగర్, రెడ్డి కాలనీ, భగవాన్ కాలనీ తదితర ప్రాంతాల్లో బీఆర్ఎస్ నాయకులు మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఇంటింటికీ బూత్ లవారీగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కనకరాజుగౌడ్, రాజేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్‌గౌడ్, జయకృష్ణ, గిరిబాబు, సారా అనిల్, నర్సింహ, శ్రీకాంత్‌రెడ్డి, రాఘవరెడ్డి, రెడ్డినాయక్, అనిల్‌కుమార్, సురేశ్, కనకయ్య, రమేశ్, మధు పాల్గొన్నారు.

● **ఏఎస్‌రావునగర్ డివిజన్ పరిధిలో**

ఏఎస్‌రావునగర్, కమలానగర్, జమ్మిగడ్డ పరిసరా కాలనీల్లో కార్పొరేటర్ శిరీషా సోమశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బూత్‌ల వారీగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాల్‌రాజు, మణెమ్మ, లక్ష్మీనారాయణ, రహీం, శిరీషారెడ్డి, రహీం, శోభారాణి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభు, దాసు, గిరి, రాజిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, రాజు, తిరుమల్లయ్య, రమేశ్‌చారి, ఆనంద్‌చారి, గొలి శ్రీనివాస్, పాషా, దుర్గా, సత్యమ్మ, నీరజ, మాలతి, సరిత, మౌనిక, కవిత, సంధ్య, సజ్జ రామతులసీ, జనార్ధన్, సుదర్శన్, సతీష్, బాల్‌రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ జె. ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి

● **కీసర:** మండల కేంద్రంలోని గ్రంథాలయం కాలనీలో మండల ఎన్నికల ఇన్‌చార్జీ సునీత బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు మల్లారెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కృష్ణ, బాల్‌రాజ్, మల్లేశ్, సతీష్‌యాదవ్, ఆగమయ్య,సాయులు, చంద్రయ్య, వెంకటేశ్, బాల్‌రాజ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

● **పీర్జాదిగూడ:** పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో లక్ష్మారెడ్డికి మద్దతుగా మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లు, పార్టీ అధ్యక్షుడు రవీందర్, నాయకులతో కలిసి పలు డివిజన్లలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ పరిధిలోని గ్రామాలు ,పోచారం,ఘట్‌కేసర్ మున్సిపాలిటీల్లో ఆపార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం చేశారు.

● **మల్లాపూర్:** ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేటర్ జె. ప్రభుదాస్ మంగళవారం మాజీ కార్పొరేటర్ జి. శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని అన్నపూర్ణకాలనీ, మీర్పేట్ లక్ష్మీనగర్‌కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


పీర్జాదిగూడ 25వ డివిజన్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ హరిశంకర్‌రెడ్డి, నాయకులు


చిలుకానగర్‌లో మహిళకు నమూనా బ్యాలెట్‌లో చూపిస్తూ ప్రచారం చేస్తున్న నాయకుడు ప్రవీణ్ ముదిరాజ్

వెంకటాపుం డివిజన్ బూత్ లెవల్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మర్రి

చర్లపల్లి డివిజన్ కమలానగర్‌లో ప్రచారం చేస్తున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి తదితరులు


చర్లపల్లి డివిజన్‌లో ప్రచారం చేస్తున్న నాయకుడు మహేశ్‌గౌడ్ తదితరులు


కాప్రా డివిజన్ సాయిబాబానగర్‌లో ఓ కిరాణ షాపు వద్ద ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పాల్గొన్న శ్రేణులు


అలియాబాద్‌లో ప్రచారం చేస్తున్న మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, జగదీశ్‌గౌడ్, శంకర్, నర్సింగ్‌రావు, కేఎం.రెడ్డి

'రాగిడి' గెలుపునకు కార్యకర్తలు శ్రమించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్,మే 7:బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు శ్రమించాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచించారు. నాగారం మున్సిపాలిటీలో మంగళవారం బూత్ స్థాయి నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో తన గెలుపు కోసం కృషి చేసినట్టే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోనికి వచ్చి ఐదు నెలలు అవుతున్నా హామీల అమలు చేయడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని కాంక్షించి ప్రవేశపెట్టిన పథకాలకు మంగళం పాడే అవకాశం ఉందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలకు మధ్య ఉన్న పోలికను ప్రజలకు వివరించి, బీఆర్ఎస్ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. తెలంగాణ ప్రజల కోసం పోరాటం చేసే ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ ఒక్కటేనన్నారు. కాంగ్రెస్, బీజేపీలు గెలిస్తే రాష్ట్రానికి ఒరిగేదేమి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతోనే..మానసిక ప్రశాంతత

జవహర్‌నగర్, మే 7: భక్తిశ్రద్ధలతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్లారెడ్డి హాజరయ్యారు.అనంతరం రేణుక ఎల్లమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లావణ్యసతీష్‌గౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, పిన్నోజు సుధాకర్‌చారి, సిద్ధులుయాదవ్, ప్రసాద్‌గౌడ్, మహేందర్‌యాదవ్, భాస్కర్, కేకేచారి, శ్రీరాములు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌లో భారీ వర్షం

మేడ్చల్, మే 7 : మేడ్చల్ పట్టణ, మండల పరిధిలోని మంగళవారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 4 గంటల వరకు సూర్యుడి ప్రతాపం చూపగా 4.30 తర్వాత ఒక్కసారిగా వాతావరణంలో మార్పు రావడం ప్రారంభమైంది. ఆకాశం మేఘావృతం అవుతూ గాలి వీచడం ప్రారంభమైంది. ఐదు గంటల తర్వాత గాలి, వాన ప్రారంభమైంది. 5 గంటల నుంచి 8 గంటల వరకు వర్షం కురుస్తూనే ఉంది. గత కొద్ది రోజులుగా వేసవి తాపంతో సతమతం అయిన ప్రజలకు వాతావరణం చల్లబడటంతో ఊరట లభించినట్టయింది. అయితే గాలి, వాన కారణంగా దాదాపు 3 గంటల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. భారీ వర్షంతో వీధులన్ని జలమయం అయ్యాయి. జన జీవనానికి ఆటంకం ఏర్పడింది.

గొడుగు పట్టుకొని వర్షంలో వెళ్తున్న ప్రజలు

ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా..

మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలి

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ప్రియాంక శుక్లా

బాలానగర్ , మే 7: ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా మైక్రో అబ్జర్వర్లు అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం జనరల్ అబ్జర్వర్‌గా నియమితులైన ప్రియాంక శుక్లా అన్నారు. మంగళవారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టీయూ ఆడిటోరియం హాల్‌లో మైక్రో అబ్జర్వర్లతో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆమెతోపాటు ఏఆర్‌వో 046 కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ సెగ్మెంట్‌ల సెక్టోరల్ అధికారులందరూ పోలింగ్‌కు ముందురోజు, పోలింగ్ రోజు విధులను పరిశీలించాలని సూచించారు. తమకు కేటాయించిన పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయాలని ఏఎంఎఫ్, బీఎంఎఫ్ మరుగుదొడ్లు, ర్యాంపులను ధ్రువీకరించాలని తెలిపారు. సెక్టోరల్ అధికారుల హ్యాండ్‌బుక్స్, విధులను పరిశీలించాలని తెలిపారు. మైక్రో అబ్జర్వర్లు ఇంటి ఓటింగ్ బృందాలకు తోడుగా ఉంటారని సూచించారు. ఏఎన్‌టీయూలో పీవోఎస్, ఏపీవోలు, మైక్రో అబ్జర్వర్ల కోసం ఓట్ ఫెసిలిటేషన్ సెంటర్ నడుస్తుందని తెలిపారు. తద్వారా ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే వారు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని సూచించారు.

సకాలంలో ఉపాధి కూలీలకు డబ్బులు

భోగారంలోని బతుకమ్మకుంట చెరువులో జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో గ్యామా

కీసర, మే 7: మండల పరిధిలోని భోగారం గ్రామంలో బతుకమ్మకుంట చెరువులో ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీఓ గ్యామా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ కూలీలందరికి సకాలంలో కూలీ డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. హరితహారానికి సంబంధించి నర్సరీలో మొక్కలను సిద్ధం చేయాలని ఎంపీడీవో సూచించారు. నర్సరీల్లో మొక్కలకు ఎండలు తగలకుండా షెడ్‌నెట్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు.

వాయిద్య కళాకారులకు అండగా ఉండాలి

మల్కాజిగిరి, మే 7: రాష్ట్రంలో ఉన్న వాయిద్య కళాకారులకు అన్ని పార్టీలు అండగా ఉండాలని జాతీయ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షుడు చెన్నారావు అన్నారు. మంగళవారం మల్కాజిగిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షుడు చెన్నారావు మాట్లాడుతూ ఎన్నికలో పోటీ చేస్తున్న పలు పార్టీల అభ్యర్థులు కళాకారులకు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర బ్యాండ్ కళాకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, హుస్సేన్, సురేష్, నగేష్, లక్ష్మీనారాయణ, కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింటు **పద్మ శ్రీనివాస్**, నివాసం: దుర్గా విహార్ కాలనీ, తిరుమలగిరి, సికింద్రాబాద్ గారు ఇంతకుముందు మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా, ఇప్పుడు కొత్తగా ఏర్పడిన అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా,గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, అల్వాల్ సర్కిల్ పరిధిలోని, అల్వాల్ గ్రామం, వెంకటాపురం, **భూదేవి నగర్** వద్ద గల **సర్వే నం.లు 398, 399 & 425**లోని **200 చ.గజాలు** లేదా 167.2 చదరపు మీటర్లకు సమానమైన వ్యవసాయ భూమి **ప్లాట్ నం.8** మరియు **సరిహద్దులు: ఉత్తరం:** పొరుగువారి ఇల్లు (ప్లాట్ నం. 7, ఇ.నం. 23-118/44), **దక్షిణం:** పొరుగువారి ఇల్లు (ప్లాట్ నం.9, ఇ.నం. 23-344), **తూర్పు:** 30' వెడల్పు రోడ్, **పశ్చిమం:** పొరుగువారి ఇల్లు గల దానిని కొనుగోలు చేయుట కొరకు, **అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కమ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ శ్రీ కదంగారి మల్లారెడ్డి** తండ్రి లేట్ కదంగారి లక్ష్మారెడ్డి, నివాసం: ఇ.నం. 1-23-510, భూదేవి నగర్, ఫ్లైట్ టెంపుల్స్, వెంకటాపురం, అల్వాల్ గారి ద్వారా ప్రాతినిధ్యం వహించబడుచున్న **శ్రీమతి దోమకొండ భాగ్యలక్ష్మి** ''అలియాస్'' **శ్రీమతి కొడిమల భాగ్యలక్ష్మి** భర్త శ్రీ డి. రామస్వామి, నివాసం: ఫ్లాట్ నం. 101, శ్రీరాం రెసిడెన్సీ, సూర్యనగర్ కాలనీ, ఉప్పల్ గారితో విక్రయ ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. నా క్లయింటు స్వల్ప కాలవ్యవధిలోగా సేల్ డీడ్ నమోదు చేసుకొనెదరు. పైన పేర్కొన్న ఆస్తిలో ఎవరైనా వ్యక్తి లేదా వ్యక్తులు ఏదైనా క్లెయిమ్, హక్కు, టైటిల్ లేదా ప్రయోజనం కలిగి ఉంటే, వారు ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి (7) ఏడు రోజులలోగా, వారు ఆధారంగా భావించే అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్లతోపాటు దిగువ సంతకందారును సంప్రదించవలెను. లేనిచో, నా క్లయింటు సదరు లావాదేవి పూర్తిచేసుకొనెదరు మరియు ఆతర్వాత ఎటువంటి అభ్యంతరాలు స్వీకరించబడవు.

సం/- శ్రీనివాస్ చామల, న్యాయవాది
1-7-1002/7/1, రాంనగర్,
హైదరాబాద్ - 500020, సెల్ నం. 9391022033

FORM NO.2 SUMMONS FOR SETTLEMENT OF ISSUES
(Order V Rules 3 & 5)
IN THE COURT OF HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT
AT: Athvelli
O.S. No. 880 of 2022

BETWEEN:
Canara Bank(e-Syndicate bank) Kompally Branch, ... Plaintiff
AND
Friends Internet xerox Stationary & Others ..... Defendants

1. Friends Internet Xerox Stationery, Prop. Narayana Golla, Address: 1- 46/A, Sreekanth Reddy Estate,Nh:44 Kompally, Dundigal, Gandimaisamma,Medchal, Telangana – 500014.
2. Narayana Golla, S/o Ramulu.G,Aged about 35 years, Occ: Nusiness R/O:-DoorNo. 26,SyNo.94,Kompally, Quthbullapur, Telangana -500100
AND
R/o:-Flat No.130, B-Block, Sri Sai Krupa Apartments,Kompally, Telangana-500100.

Whereas the above mentioned plaintiff has instituted as suit against you for Recovery of money. you are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some person able to answer all such questions on the **14th day of June 2024 at 10-30 O' clocks,** In the forenoon to answer the claim, and further you are hereby directed to file Within 30 days of service of summon a written statement of your defence And to produce on the said day all documents in your possession or power upon Which you base your defence. Take notice that in default of your appearance and to file your written Statement within 30 days the suit will be heard and determined in your absence.

GIVEN under my hand seal of this court this 27th Day of March 2024

NOTICE: 1) Should you appeared your witness will not attend on their Judge own Accord you can have summons from this court to compel the attendance of any witness and production of any document that you have a right to call necessary Expenses. 2) If you admit the claim you should pay the money into court together with Cost of the suit to avoid execution of the decree, which may be against your person or property or both.

M.KANAKADURGA (ADVOCATE)
H.No19-4, NiharikaNivas, Gautam Nagar Road, Near Rail Gate, Malkajgiri Medchal-MalkajgiriDist 500 047 Cell No: 9030 48 44 58
Email: durgaimpeccable@gmail.com